

రమణీయం .. రథోత్సవం

కోసిగి: రేణుక ఎల్లమ్మ దేవి మహా రథోత్సవం గురువారం సాయంత్రం వేలాది మంది భక్తుల మధ్య కోసిగిలో రమణీయంగా సాగింది. మాఘ పంచమిని పురస్కరించుకుని ఈ వేడుక నిర్వహించారు.



వచ్చాడయ్యో సామి..!

తన వివాహ మహోత్సవ వేడుకకు సకుటుంబ సపరివార సమేతంగా రావాలని ఊరూరా భక్తులను ఆహ్వానించిన నరసింహ స్వామి గురువారం తిరిగి అహోబిలం చేరుకున్నారు. 8లో▸



జగన్ విజన్‌తో పారిశ్రామిక వృద్ధి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన విజన్‌తో ముందుకు వెళ్లడం వల్లే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 8లో▸

న్యూస్‌రీల్

జోనల్ అధికారిగా ప్రసాద్

నంద్యాల(సెంట్రల్): కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు జోనల్ అధికారిగా ఎం.వీ.ఎస్. ప్రసాద్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కర్నూలులోని ఎస్‌ఈఈ (సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్)గా పనిచేస్తున్న ఈయనను పదోన్నతిపై తాత్కాలిక అడహక్ పద్ధతిలో నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. కాలుష్య నియంత్రణ మండలిలో సీనియర్ పర్యావరణ ఇంజినీర్లుగా పనిచేస్తున్న ఐదుగురు అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా వారిలో ప్రసాద్ ఉన్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పదోన్నతుల కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ నియామకాలు జరిపినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నేటి నుంచి పింఛన్ల పండుగ

నంద్యాల(న్యూటౌన్): జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి వైఎస్సార్ పింఛన్ కానుకను పంపిణీ చేస్తున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్‌రెడ్డి గురువారం తెలిపారు. జిల్లాలో 2,23,598 మంది లబ్ధిదారులకు రూ.66.44 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లో వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వెలుగు సీసీలు, ప్రజాప్రతినిధులు పింఛన్ల పంపిణీలో పాల్గొంటారన్నారు. పింఛన్ పంపిణీలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సక్రమంగా జరగాలన్నారు. పింఛన్ల పంపిణీకి అన్ని మండలాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పీడీ తెలిపారు.

కార్డుదారులకు రాగి పిండి

నంద్యాల(అర్బన్): పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాగి పిండిని అందజేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికే ప్రొటీన్స్ పుష్కలంగా ఉన్న ఫోర్టిఫైడ్ బియ్యం, గోధుమ పిండిని పంపిణీ చేస్తోంది. తాజాగా మార్చి నెల నుంచి రాగి పిండి పంపిణీకి సర్వం సిద్ధం చేసింది. ప్రొటీన్స్ కలిపిన రాగులను పిండిగా మార్చి ప్యాకెట్ రూపంలో కార్డుదారుకు కిలో రూ.11కు అందజేయనుంది. రాగి పిండిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి సూక్ష్మ పోషకాలు ఉంటాయి. జిల్లా వ్యాప్తంగా పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రజా పంపిణీ వ్యవస్థ అధికారులు తెలిపారు. ముందుగా పల్లె ప్రాంత ప్రజలకు, తర్వాత పట్టణ ప్రజలకు ప్రభుత్వం అందజేయనుంది. జిల్లాలోని 5.48 లక్షల మంది రేషన్ కార్డుదారులకు రాగిపిండి అందజేస్తామని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

బంగారు హారం విరాళం



శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానానికి చిలకలూరిపేటకు చెందిన ఎస్.రమేష్‌బాబు దంపతులు 87 గ్రాముల బంగారు హారం, కమ్మలు గురువారం విరాళంగా అందజేశారు. దాతలకు స్వామివారి శేషవస్త్రాలను, లడ్డూ ప్రసాదాలను అందించి సత్కరించారు.



బ్రహ్మోత్సవాలకు స్వాగత తోరణాలు

ఏ క్షేత్రంలో లేని విధంగా శ్రీశైల మహాక్షేత్రంలోనే స్వామివారి పాగాలంకరణ.. స్వామిఅమ్మవార్లకు ప్రతిరోజూ వాహన సేవలు.. గ్రామోత్సవం, మహాశివరాత్రి రోజున ప్రభోత్సవం, లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం.. కల్యాణోత్సవం.. ఆ తర్వాత రథోత్సవం, తెప్పోత్సవం.. ఇది శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవ వైభవం. శ్రీశైల క్షేత్రంలో శుక్రవారం నుంచి 11 రోజుల పాటు చేపట్టే బ్రహ్మోత్సవాలు మరింత శోభిల్లేలా దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది.



విద్యుత్ దీప కాంతులతో వెలుగులీనుతున్న శ్రీశైలాలయం

బ్రహ్మోత్సవం శోభిల్లేలా!

- 11 రోజుల పాటు వైభవంగా ఉత్సవాల నిర్వహణ
- భక్తులకు ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు
- 35 లక్షల లడ్డూ ప్రసాదాలు సిద్ధం
- క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు

శ్రీశైలం టెంపుల్: గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోటుపాట్లు రాకుండా అదనంగా 20 శాతం ఏర్పాట్లు చేస్తున్నారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు మల్లన్న అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నారు. వీవీఐపీల కోసం రోజుకు మూడు విడతలుగా దర్శనానికి అనుమతిస్తారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులు అడిగినన్ని లడ్డూ ప్రసాదాలు అందించేందుకు ఈ ఏడాది 35 లక్షల లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది 29.50 లక్షల లడ్డూ ప్రసాదాలు విక్రయించారు. 15 లడ్డూ ప్రసాదాల కౌంటర్లకు తోడు అదనంగా మరో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నారు. శ్రీశైల క్షేత్రంలో భక్తులు సేదతీరేందుకు శివదీక్షాశిబిరాలు, టోల్‌గేట్ సమీపంలోని బసవవనం, బాగణేశ వనం, రుద్రాక్షవనం, శివాజీ పార్క్, రుద్రాపార్క్, మల్లమ్మకన్నీరు, దేవస్థాన కార్యాలయం, ఆలయ మాఢవీధులు తదితర ప్రదేశాలలో చలువ పందిళ్లు, షామియానాలు ఏర్పాటు చేశారు. పార్కింగ్ ప్రదేశాలు, భక్తులు సేద తీరేందుకు ఏర్పాటు చేయబడిన చలువ పందిళ్ల, ఆలయ మాఢవీధుల్లో, ప్రధాన వీధులు మొదలైన చోట లైటింగ్ ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం, రథవీధి, క్షేత్రపరిధిలోని పలుచోట్ల విద్యుద్దీపాలంకరణ చేశారు.



క్షేత్ర పరిధిలో చలువ పందిళ్లు వేసిన దృశ్యం



సీసీ కంట్రోల్ గది

నిఘా నేత్రంతో పర్యవేక్షణ

భక్తుల భద్రత దృష్ట్యా దేవస్థానంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తారు. పుటీజ్ కెమెరాలు–15, భక్తుల కౌంటింగ్ కెమెరా–2, సీసీ కెమెరాలు– 478, వెహికల్ నెంబర్ ప్లేట్ గుర్తించే కెమెరాలు– 3 ఉన్నాయి. వీటికి అదనంగా 78 సీసీ కెమెరాలను క్షేత్ర పరిధిలో వివిధ చోట్ల ఏర్పాటు చేస్తారు. కంట్రోల్ రూంలో నిరంతరం పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుంది.

నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం నుంచి 11 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను దేదీప్యమానంగా నిర్వహించనున్నారు. ఉదయం 8.10 గంటలకు యాగశాల ప్రవేశంతో బ్రహ్మోత్సవాల క్రతువులు ప్రారంభమవుతాయి. సాయంత్రం సకల దేవతాహ్వానపూర్వక ధ్వజారోహణ, ధ్వజపటావిష్కరణ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. ప్రతిరోజూ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు వివిధ వాహనసేవలు నిర్వహిస్తారు. మార్చి 2వ భృంగి వాహనసేవ, 3న హంస వాహనసేవ, 4న మయూర వాహనసేవ, 5న రావణ వాహనసేవ, 6న స్వామిఅమ్మవార్లకు పుష్పపల్లకిసేవ, 7న గజ వాహన సేవ, 8 మహాశివరాత్రి రోజున ప్రభోత్సవం, నందివాహనసేవ, రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పాగాలంకరణ, కల్యాణోత్సవం, 9న స్వామిఅమ్మవార్లకు రథోత్సవం, తెప్పోత్సవం, 10న బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి, సాయంత్రం ధ్వజావరోహణ, 11న అశ్వ వాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవ నిర్వహిస్తారు. శుక్రవారం సాయంత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారిచే స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

ప్రతి భక్తుడు అతిథి

- శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు



భూమండలానికే నాభిస్థానంగా పిలవబడుతున్న శ్రీశైల క్షేత్రంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా, శాస్త్రోక్తంగా, సంప్రదాయాన్ని అనుసరించి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తాం. ప్రతి ఒక్క భక్తుడు మాకు అతిథినే..అతిథిని గౌరవించినట్లే భక్తులను గౌరవిస్తాం. భక్తులు సౌకర్యాలను వినియోగించుకుని, సౌకర్యవంతమైన దర్శనం చేసుకుని సంతోషంగా తిరిగి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నాం' అని శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్ల వివరాలను గురువారం 'సాక్షి'కి వివరించారు. ఏర్పాట్ల విశేషాలు ఆయన మాటల్లో.. - శ్రీశైలం టెంపుల్

10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా

గత మహాశివరాత్రికి 11 రోజుల పాటు 6 లక్షల మంది భక్తులు తరలివచ్చారు. కేవలం మహాశివరాత్రి రోజున 95,496 మంది భక్తులు వచ్చారు. గతంలో కంటే అదనంగా ఏడాది వస్తారని అంచనా వేస్తున్నాం. మొత్తం 11 రోజుల్లో 10 లక్షల మంది భక్తులు వస్తారని, భక్తుల రద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేశాం. జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెండుసార్లు సమన్వయ సమావేశాన్ని నిర్వహించి గతంలో కంటే అదనంగా 20 శాతం ఏర్పాట్లు చేశాం.

పార్కింగ్ ప్రదేశాల నుంచి 10 ఉచిత బస్సులు

పార్కింగ్ ప్రదేశాల నుంచి భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చేందుకు ఉచితంగా 10 బస్సులను ఏర్పాటు చేశాం. పార్కింగ్ ప్రదేశాల నుంచి ఆలయానికి, లడ్డూ ప్రసాదాల కౌంటర్‌కు, భక్తులు విడిది చేసిన కాటేజీలు, వసతి గదుల వద్దకు ఉచితంగా ఈ బస్సులలో భక్తులు ప్రయాణించవచ్చు. క్షేత్ర పరిధిలో 11 ప్రదేశాల్లో మొత్తం 24 ఎకరాల్లో కారు పార్కింగ్, 14 ఎకరాల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక ఆర్టీసీ బస్సులకు పార్కింగ్ ఏర్పాటు చేశాం. ఆయా పార్కింగ్ ప్రదేశాలలో తాగునీరు, వాహనదారులు సేదతీరేందుకు షెడ్లు, టాయిలెట్స్, స్నానమాచరించేందుకు షవర్‌బాత్‌లు ఏర్పాటు చేశాం.

5వ తేదీ వరకు శివ స్వాములకు స్పర్శ దర్శనం

బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులందరికీ స్వామివారి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు శుక్రవారం నుంచి ఈ నెల 11వ తీ వరకు ఉభయ దేవాలయాలలో జరిగే అన్ని ఆర్జితసేవలను రద్దు చేశాం. శుక్రవారం నుంచి 11వ తేదీరకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పిస్తున్నాం. జ్యోతిర్ముడి కలిగిన శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి శుక్రవారం నుంచి ఈ నెల 5వ తేది వరకు మాత్రమే విడతల వారీగా మల్లన్న స్పర్శదర్శనం కల్పిస్తున్నాం. ఉచిత, రూ.200, రూ.500, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశాం.

10 పడకల తాత్కాలిక వైద్యశాల

బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తుల కోసం ఈ ఏడాది నూతనంగా పాలధార-పంచధార వద్ద 10పడకల తాత్కాలిక వైద్యశాలను ఏర్పాటు చేస్తున్నాం. ఉచిత దర్శన క్యూలైన్ వద్ద భక్తుల సౌకర్యార్థం అత్యవసర సమయాల్లో వినియోగించుకునేందుకు అంబులెన్స్‌ను సిద్ధం ఉంచుతున్నాం. జిల్లా వైద్యారోగ్యశాఖ సహకారంతో 10 చోట్ల మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేస్తున్నాం. 24గంటల పాటు స్పెషలిస్టు వైద్యులతో పాటు అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాం.

భక్తులకు ఏ లోటు రానివ్వకండి



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

శ్రీశైలం టెంపుల్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఏ లోటు రానివ్వకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన శ్రీశైలంలో కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లా అధికారులతో పాటు నాగర్‌కర్నూలు జిల్లా అధికారులతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వెంకటాపురం నుంచి శ్రీశైలానికి దాదాపు 2లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున మార్గమధ్యంలో 13 మెడికల్ క్యాంప్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

- క్యూలైన్లలో భక్తులకు తాగునీరు, పాలు, అల్పాహారం, బిస్కెట్లు అందించాలన్నారు.
- ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే బస్సులకు ప్రణాళికాబద్ధంగా పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు.
- కమాండ్ కంట్రోల్ రూం, హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు భక్తులకు సమాచారం చేరవేయాలన్నారు.
- పారిశుద్ధ్య చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
- మార్చి1 నుంచి 11వ తేది వరకు అటవీశాఖ చెక్ పోస్టులో ఎలాంటి రుసుము లేకుండా వాహనాలను అనుమతించాలన్నారు.
- క్షేత్ర పరిధిలో హోటల్స్‌లో విక్రయించే తినుబండరాల శాంపిల్స్‌ను తనిఖీ చేయాలన్నారు.
- ఈ నెల 6నుంచి 10వ తేది వరకు ఎక్సైజ్ శాఖ డ్రై డే పాటించాలని సూచించారు.
- శ్రీశైలం-ఆత్మకూరు ఘాట్‌రోడ్డులో కాన్వెక్స్ మిర్రర్స్ ఏర్పాటు చేయాలన్నారు.
- అనంతరం జాయింట్ కలెక్టర్ అధికారులతో కలిసి ఆలయ పరిసరాలు, చుట్టుపక్క ప్రాంతాలను పరిశీలించారు. సమీక్షలో మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, ఆత్మకూరు ఆర్డీవో దాసు, శ్రీశైల దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్‌కుమార్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర ఆజాద్, దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు, నంద్యాల, ప్రకాశం, నాగర్‌కర్నూలు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారికి షోకాజ్ నోటీసు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గైర్హాజరైన శ్రీశైలం రేంజ్ అటవీశాఖ అధికారికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. మూడు రోజుల్లో స్వయంగా వచ్చి వివరణ ఇవ్వాలన్నారు.



శివదీక్షా శిబిరాల వద్ద ఇరుముడి సమర్పించే గుండం

సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం



సభ వేదిక కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతులపాపిరెడ్డి తదితరులు

- జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు

బనగానపల్లె రూరల్: బనగానపల్లెలో మార్చి 4వ తేదీన జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని పొదుపు భవనంలో వివిధ శాఖల అధికారులతో సీఎం పర్యటనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటనలో ఎలాంటి పొరబాట్లకు తావు లేకుండా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాల మళ్లింపునకు పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. సభ స్థలం వద్ద తాగునీటితో పాటు మజ్జిగ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఈబీసీ నేస్తం పథకం నిధుల విడుదల పాటు బనగానపల్లె పట్టణంలో రూ.22 కోట్లతో నూతనంగా నిర్మించిన వంద పడకల ఏరియా ప్రభుత్వ వైద్యశాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. సమావేశంలో జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ డివిజన్ల ఆర్డీఓలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

హెలిపాడ్, సభకు స్థల పరిశీలన

బనగానపల్లెలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో పాటు అధికారులు హెలిపాడ్, సభ వేదిక కోసం పలు ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా బేతంచెర్ల రోడ్డులోని అయ్యప్పస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలం, పక్కనే వీరారెడ్డితోట సమీపంలోని స్థలాన్ని, అలాగే ఫైర్ ఆఫీస్ పక్కలో ఉన్న ఆర్అండ్‌బీ స్థలాన్ని, వంద పడకల ఏరియా ఆసుపత్రిలో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట ఆర్అండ్‌బీ ఈఈ శ్రీధర్‌రెడ్డి, డీఈఈ సునీల్‌రెడ్డి, నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ డివిజన్ ఆర్డీఓలు, డీఎస్పీలు మరికొందరు పలుశాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాటసాని తిరుపాల రెడ్డి, ముక్కమళ్ల పుల్లారెడ్డి, గుండం సూర్యప్రకాష్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్‌రెడ్డి, అంబటి రవికుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

విజయోస్తు

- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు
- 52 కేంద్రాలు.. 28,402 మంది విద్యార్థులు
- నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ
- కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు

నంద్యాల(న్యూటౌన్): ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జనరల్ సబ్జెక్టులకు ఈనెల 15వ తేదీ వరకు, బ్రిడ్జి కోర్సులకు 20వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లాలో 52 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 137 జూనియర్ కాలేజీలకు సంబంధించి మొదటి సంవత్సరం 13,553 మంది, ద్వితీయ సంవత్సరం 14,849 మంది.. మొత్తం 28,402 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలి. నిర్దేశించిన సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉండదు. కళాశాలల యాజమాన్యాలు హాల్ టికెట్ ఇవ్వకపోతే ఇంటర్మీడియట్ వెబ్‌సైట్ పబ్లిక్‌డొమైన్ నుంచి విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హాల్‌టికెట్‌పై కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం లేకపోయినా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించడంలో భాగంగా ఇంటర్ విద్యాశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షల ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల నిఘా నీడలో నడవనుంది. కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు ఎలా రాస్తున్నారనే విషయాన్ని అటు బోర్డు నుంచి ఇంటర్మీడియెట్ అధికారులు, ఇటు జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నారు. దీంతో పాటు అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఏ పరీక్ష కేంద్రంలో కూడా నేలబారు పరీక్షలకు వీలు లేకుండా పూర్తి స్థాయిలో ఫర్నిచర్ ఉండేలా పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు స్క్వాడ్ సభ్యులతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్ ముగ్గురు, సిట్టింగ్ స్క్వాడ్ ఇద్దరు సభ్యులతో ఏర్పాటు చేశారు. అలాగే పరీక్షల నిర్వహణకు 478 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ప్రశ్నాపత్రాలను పోలీసు బందోబస్తు నడుమ 22 స్టోరేజ్ పాయింట్లలో భద్రపరిచారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్, డీవీఈఓ సునీత నేతృత్వంలో డీఈసీ కమిటీ సభ్యులు ఏర్పాట్లలో పూర్తి స్థాయిలో నిమగ్నమయ్యారు.



పరీక్ష కేంద్రంలో బెంచీలపై హాల్‌టికెట్ల నంబర్లు

అన్ని వసతులు కల్పించాం



ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. కేంద్రాల్లో బెంచీలు, తాగునీటి వసతి కల్పించాం. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా పరీక్షలు జరుపుతాం. పరీక్ష కేంద్రాలన్నీ సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయి.

- సునీత, డీవీఈఓ, నంద్యాల

పేద విద్యార్థి భవితకు దీవెన

- నేడు జగనన్న విద్యా దీవెన మొదటి విడత విడుదల
- 33,481 మంది విద్యార్థులకు ప్రయోజనం
- 30,136 మంది తల్లుల ఖాతాల్లోకి జమ కానున్న రూ.24.44కోట్లు
- పామర్రు నుంచి డీబీటీ ద్వారా విడుదల చేయనున్న సీఎం వైఎస్ జగన్

నంద్యాల(న్యూటౌన్): పేద విద్యార్థుల భవితకు ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. జగనన్న విద్యాదీవెన పథకం ద్వారా కళాశాల ఫీజును ప్రభుత్వమే చెల్లిస్తుంది. నవరత్నాల పథకాల అమల్లో భాగంగా జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను అమలు చేస్తున్నారు. విద్యార్థులు ఉచితంగా చదువుల తల్లి ఒడిలో విద్యను అభ్యసించడానికి 2023-24 విద్యా సంవత్సరానికి మొదటి విడత నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో జరిగే సభలో బటన్ నొక్కి సీఎం విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం 2023–24 విద్యాసంవత్సరానికి జిల్లా వ్యాప్తంగా ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ ఇతర విద్యాసంస్థలకు సంబంధించి 33,481 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరి కాలేజీ ఫీజు చెల్లింపుల కోసం జగనన్న విద్యాదీవెన పథకం కింద 30,136 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.24.44కోట్లు సీఎం బటన్‌నొక్కి జమ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న చేయూతపై సర్వత్ర హర్షం వ్యక్తమవుతుంది.

విద్యాదీవెన వరం

పేద విద్యార్థులకు విద్యాదీవెన పథకం ఓ వరం. 2023–24 సంవత్సరానికి మొదటి విడత కింద కింద విద్యార్థుల కాలేజీ ఫీజును విద్యార్థుల తల్లులఖాతాల్లో రూ.24.44కోట్లు జమ చేయనుంది.

- చింతామణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ

నియోజకవర్గాల వారీగా జగనన్న విద్యా దీవెన లబ్ధిదారులు

నియోజకవర్గం	విద్యార్థుల సంఖ్య	తల్లుల సంఖ్య	మొత్తం నగదు (రూ.ల్లో)
ఆళ్లగడ్డ	5,804	5,238	4,13,65,046
బనగానపల్లె	6,067	5,435	4,45,60,881
డోన్	4,913	4,440	3,43,39,893
నందికొట్కూరు	4,946	4,452	3,44,59,761
నంద్యాల	5,765	5,165	4,73,48,694
పాణ్యం	1,669	1,515	1,24,29,337
శ్రీశైలం	4,317	3,891	2,99,59,562
మొత్తం	33,481	30,136	24,44,63,174

జగన్ విజన్‌తో పారిశ్రామిక అభివృద్ధి


ప్రజాప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదన్, ఇసాక్ తదితరులు


సదస్సుకు హాజరైన కర్నూలు నగర ప్రజలు

- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో ఏపీ
- నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో 130 భారీ పరిశ్రమలు ప్రారంభం
- వాస్తవ రూపంలోకి రూ.1.103 లక్షల కోట్ల పెట్టుబడులు
- కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించిన సీఎం వైఎస్ జగన్
- 'సాక్షి' టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ప్రజా ప్రస్థానంలో వక్తలు

దగా చేసిన చంద్రబాబు

అనాడు చంద్రబాబు వచ్‌లకు ప్రాధాన్యత ఇచ్చాడు. నేడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతున్నాడు. 2014 ఆగస్టు 15న చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాకు 32 హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదు. విజన్ లేని చంద్రబాబు అప్పట్లో జింకల పార్కు, పులుల పార్కు వంటి పనికిమాలిన పనులు చేశాడు. మహిళలకు రుణాలు మాఫీ చేస్తామని మోసం చేశాడు. బాబు వస్తే.. జాబు వస్తాదని నిరుద్యోగులను దగా చేశాడు. పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ, నూనెమిల్లు, షుగర్ ఫ్యాక్టరీ, రాయలసీమ పేపర్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లులు మూత పడడానికి చంద్రబాబు విధానాలే కారణం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యత ఇచ్చారు. రూ.13లక్షల కోట్లు ఖర్చు చేస్తూ 130 ప్రాజెక్టులు ప్రారంభించారు. నంద్యాలలో సీడ్‌హబ్, తంగడంచలో ఫుడ్ ప్రాసెసింగ్, కొలిమిగుండ్లలో పారిశ్రామిక హబ్ సీఎం వల్లే సాధ్యమయ్యాయి.

– శిల్పా చక్రపాణిరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే

కుప్పంకు నీళ్లిచ్చిన ఘనత సీఎం జగన్‌దే

40 ఏళ్ల ఇండస్ట్రీ అనే చెప్పుకునే చంద్రబాబు నాయుడు కనీసం ఆయన ప్రాతినిధ్యం వహించే కుప్పం నియోజకవర్గానికి నీళ్లు ఇవ్వలేకపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుప్పంకు సాగు, తాగునీరు అందించారు. వైఎస్సార్ హయాంలో రాయలసీమ ఎంతో అభివృద్ధి చెందింది. సాగునీటి ప్రాజెక్టుల సృష్టికర్త ఆయనే. పోతిరెడ్డిపాడు విస్తరణతోపాటు హంద్రీనీవా, గాలేరునగరి వంటి ప్రాజెక్టులు పూర్తి చేశారు. అడిగిన వెంటనే గోరుకల్లు రిజర్వాయర్‌కు రూ.560 కోట్లు విడుదల చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పోతిరెడ్డిపాడుకు సామర్థ్యాన్ని 42వేల క్యూసెక్కుల నుంచి 80వేల క్యూసెక్కులకు పెంచారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్, హైదరాబాద్ – బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌గా గుర్తించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి. అనాడు చంద్రబాబుకు ఎందుకు కనిపించలేదు?

– కాటసాని రాంభూపాల్‌రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే

కర్నూలు (అర్బన్)/టౌన్/న్యూటౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకమైన విజన్‌తో ముందుకు వెళ్లడం వల్లే రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని వక్తలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ 56 నెలల పాలనలో రాష్ట్రంలో 130 భారీ పరిశ్రమలు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రంలో 1.103 లక్షల కోట్ల పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని పేర్కొన్నారు. కరువు ప్రాంతమైన రాయలసీమలో ప్రత్యేకించి కర్నూలు జిల్లాలో అనేక పరిశ్రమలు పురుడు పోసుకున్నాయని తెలిపారు. గురువారం రాత్రి 'సాక్షి' టీవీ ఆధ్వర్యంలో 'పారిశ్రామిక ప్రగతి .. కర్నూలు ప్రజా ప్రస్థానం' పేరుతో స్థానిక బీ క్యాంపులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ పాత్రికేయులు కొమ్మినేని శ్రీనివాసరావు, ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు డాక్టర్ మధుసూదన్, ఇసాక్, పాణ్యం, శ్రీశైలం ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ డాక్టర్ శశికళారెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు విజయకుమార్‌రెడ్డి, ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు రామలింగారెడ్డి, ఐలా రాష్ట్ర ఉపాధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుబ్బయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్‌లో అనేక పరిశ్రమలు వచ్చాయని, ఇంకా రాబోతున్నాయన్నారు. ఈ కారిడార్‌కు 10 వేల ఎకరాలను ప్రభుత్వం సేకరించిందన్నారు. రూ.13 కోట్లతో పత్తికొండ టమాటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటవుతోందన్నారు. సముద్ర తీర ప్రాంతంలో పలు పోర్టులు, షిప్పింగ్ హార్బర్లు అభివృద్ధి చేయడంతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా దూసుకుపోతోందన్నారు. వనరులు, కనెక్టివిటీ, ప్రభుత్వం అందించే రాయితీలను చూసి పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వస్తున్నారన్నారు. శ్రీసిటీలో 66 పరిశ్రమల ఏర్పాటు చేయడంతో 13 వేల మందికి ఉపాధి లభిస్తోందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి పాలనలో అనేక పరిశ్రమలు మూతపడి రాయలసీమ అన్ని రంగాల్లో వెనుకబడి పోయిందని గుర్తు చేశారు. అధికార వికేంద్రీకరణ జరిగితే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని మూడు రాష్ట్రాల ప్రతిపాదన తీసుకువచ్చినా, కొందరు తమ స్వార్థం కోసం అడ్డుకున్నారన్నారు. ఎంఎస్ఎంఈలకు చంద్రబాబు పెండింగ్‌లో ఉంచిన రూ.978 కోట్ల ఇన్సెంటివ్‌ను కరోనా కష్టకాలంలో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసి పరిశ్రమలకు ఊపిరి పోశారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగంగా జరుగుతున్నా, కొన్ని మీడియా సంస్థలు పనిగట్టుకొని విష్రప్రచారం చేయడం తగదన్నారు.

విప్లవాత్మక మార్పులు వచ్చాయి

చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతాన్ని విస్మరించారు. బాబు వస్తే జాబు వస్తాది అన్న గ్యారెంటీ అమలు కాలేదు. ఎమ్మెల్సీగా లోకేష్‌కు మాత్రం జాబు వచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటే సీఎం జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థతో లక్షలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు వచ్చేలా పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. సీమకు నీళ్ళు, నిధులు, నియామకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేసింది.

– సునీల్‌కుమార్‌రెడ్డి, రాయలసీమ విద్యార్థి జేఏసీ నాయకుడు

పరిశ్రమల స్థాపన సులభతరం

అంబాని, అదాని వంటి పారిశ్రామిక దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించారు. రాష్ట్రంలో 978 కి.మీ. కోస్టల్ కారిడార్‌లో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 10 హార్బర్లు, 6 ఫిష్‌ల్యాండ్‌లు, రామయ్యపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానం చేస్తూ ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నారు. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్‌లో ఎన్నో పరిశ్రమలకు అనుమతులు వచ్చాయి. సింగిల్‌విండో యాప్ ద్వారా పరిశ్రమల స్థాపనను ప్రభుత్వం సులభతరం చేసింది.

– డాక్టర్ శశికళారెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్

సహకార బ్యాంకులకు జీవం పోశారు

రాష్ట్రంలో సహకార బ్యాంకు వ్యవస్థకు సీఎం వైఎస్ జగన్‌జీవం పోశారు. రైతు ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు జిల్లాలో 300 గోడౌన్లు ఏర్పాటు చేశారు. ప్రారంభించేందుకు 150 గోడౌన్లు సిద్ధంగా ఉన్నాయి. వికేంద్రీకరణ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని మంచి ఆలోచనతో మూడు రాజధానులు తీసుకువచ్చారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు కాకుండా ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. ఇప్పటికే కర్నూలు కేంద్రంగా సీబీఐ, లోకాయుక్త, మానవ హక్కుల సంఘం, వక్ఫ్‌బోర్డు రాష్ట్ర కార్యాలయం పనిచేస్తోంది. త్వరంలోనే ముఖ్యమంత్రి చేతులమీదుగా లా యూనివర్సిటీ ప్రారంభం జరుగుతుంది. వికేంద్రీకరణ ద్వారా ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుంది.

– ఎస్వీ విజయమనోహారి, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్

విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు

విద్య, వైద్యంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, ఫ్యామిలీ డాక్టర్, నాడు–నేడు పనులతో ఎంతో అభివృద్ధి జరిగింది. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు మంజూరు చేసి 10వేల మంది వైద్య విద్యార్థులకు సీట్లు దక్కే అవకాశాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. కర్నూలు వైద్య కళాశాలలో క్యాన్సర్ సెంటర్‌తో పాటు కర్నూలు, ఆదోని, నంద్యాల నియోజకవర్గాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారు.

– డాక్టర్ మధుసూదన్, ఎమ్మెల్సీ

ఎంఎస్ఎంఈలకు మహర్దశ

వైఎస్సార్‌సీపీ పాలనలో ఎంఎస్ఎంఈలు (సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలు) అభివృద్ధి చెందాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దారు. రామ్‌కో సిమెంట్ వంటి పరిశ్రమలను తీసుకువచ్చారు. అభివృద్ధి చేసి ఉంటే ఓటు వేయాలని ముఖ్యమంత్రి చెప్పడం విశ్వసనీయతకు నిదర్శనం. ఏపీలో శాశ్వత అభివృద్ధి జరిగింది.

– ఇసాక్, ఎమ్మెల్సీ

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయి. విడిపోయిన రాష్ట్రంలో అభివృద్ధి చేపట్టడం సీఎం జగన్‌కే సాధ్యమైంది. మరొకసారి అవకాశం ఇద్దాం. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుంటే పరిశ్రమల ప్రగతికి ఢోకా ఉండదు.

– సిద్దారెడ్డి రేణుక, డిప్యూటీ మేయర్

కర్నూలులో ఊహించని అభివృద్ధి

ఎన్‌హెచ్ 44, ఎన్‌హెచ్ 18, సూరత్ నుంచి 6 లైన్ల రోడ్ల వల్ల కర్నూలులో ఊహించని అభివృద్ధి జరుగుతోంది. 2014–2019 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు నయా పైసా రాయితీ ఇవ్వలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరోనా కష్టకాలంలో రూ.970 కోట్లు మంజూరు చేసింది.

– విజయ్‌కుమార్‌రెడ్డి, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు

గ్రావెల్ అక్రమ తరలింపు

కర్నూలు (న్యూటౌన్): కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలోని సర్వే నంబర్ 336లో అక్రమంగా 330 క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌ను తవ్వి తరలించారని విచారణలో తేలిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి రాజశేఖర్ తెలిపారు. గురువారం జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు అక్రమంగా గ్రావెల్ తరలించిన ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనింగ్ డీడీ మాట్లాడుతూ.. గతంలో మైనింగ్‌కు నూతనపల్లె, పూడూరు, దిగువపాడు గ్రామంలో అనుమతులిచ్చామన్నారు. ఎంతవరకు గ్రావెల్ తవ్వి తరలించారని పరిశీలించామన్నారు. తనిఖీల్లో జిల్లా మైనింగ్ విజిలెన్స్ ఏడీ బైరాగినాయుడు, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ మురహరి, టెక్నికల్ అసిస్టెంట్ దిలీప్ పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

VI WANTED
జాబ్‌మేళా
(మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్)
నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి, గడివేముల, పాణ్యం మరియు చుట్టుపక్కల గ్రామాలలో....
వొడాఫోన్ ఐడియా(వి) కంపెనీలో
పనిచేయుటకు సేల్స్ ఎంప్లాయిస్ కావలెను.
ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. స్మార్ట్ ఫోన్ తప్పనిసరి.
ఆసక్తి గలవారు క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
నంద్యాల - 9966447187 ఆళ్లగడ్డ - 9966447187
బనగానపల్లి - 7799452919 గడివేముల - 9505065950
పాణ్యం - 9848004397

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ Single Sitting : 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL : 89192 13858. [L-806415]

REAL ESTATE
TO - LET
■ 2000 sft Commercial Space for Rent for Shops, Godowns etc. Al Sai Shyamala Nivas, Near Santosh Nagar Archi gate, KURNOOL. Ph: 94911 17712. [L-822411]

SERVICES
MARRIAGE SERVICES
■ బిజినెస్, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ, ప్రైవేట్, టీచర్స్, బ్యాంక్, పోస్టల్, రైల్వే, పోలీస్, ఆర్మీ, డాక్టర్ సంబంధాలు కలవు. (2వ సంబంధాలు కలవు). స్టార్ మ్యారేజ్ బ్యూరో, నంద్యాల. సం.ప్ర: 8790844959. [L-806417]

WANTED
■ Dreem Land రియల్ ఎస్టేట్ సంస్థ, కర్నూలులో పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. జీతం: 15,000/-. సం.ప్ర: 98947 98843. [L-822410]
■ డోన్ KVS హాస్పిటల్ నందు పని చేయుటకు MBBS డాక్టర్లు మాత్రమే (M/F) కావలెను. డాక్టర్ సెల్: 9533119937/9966, PRO: 99663 76749. [L-806412]

■ శ్రీ సాయి హనుమ హోమియో క్లినిక్ నందు పర్క్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడి రిసెప్షనిస్ట్ కావలెను. 1st ఫ్లోర్, స్టేట్ బ్యాంక్ ప్రక్కన, సెంట్రల్ ప్లాజా, కర్నూలు. ఫోన్ 79899 32019. [L-822408]
■ ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎలక్ట్రీషియన్ & బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్ కోర్సును నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత వసతి+భోజనం. వ.18-35సం॥, గుంటూరు. ✆ 9133444985/ 89 [G-824438]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సం.ప్ర: 8573633520, 9059633520. [M-1167534]
■ JOB VACANCY: MAX PVT. LTD. Age: 18 to 45 yrs, Q:10th to Any Degree, Sal:18000/- to 25000/- (Work from available) ✆ 9030976292 [T-778527]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వచ్చాడయ్యో సామి..!

- పార్వేట ముగించుకుని కొండకు చేరిన అహోబిలేశులు
- ఘన స్వాగతం పలికిన భక్తులు
- ఉత్సవమూర్తులకు ప్రాయశ్చిత్త హోమం. లఘు సంప్రోక్షణ


అహోబిలం చేరుకున్న పార్వేట పల్లకీ


శ్రీ జ్వాలా, ప్రహ్లాదవరద స్వాములకు తిరుమంజనం నిర్వహిస్తున్న అర్చకులు

ఆళ్లగడ్డ: తన వివాహ మహోత్సవ వేడుకల (బ్రహ్మోత్సవాలు)కు సకుటుంబ సపరివార సమేతంగా రావాలని ఊరూరా భక్తులను ఆహ్వానించిన అహోబిలేశుడు గురువారం తిరిగి అహోబిలం చేరుకున్నారు. 33 గ్రామాల్లో 45 రోజులు గ్రామ గ్రామన విహరిస్తు ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా భక్తుల చెంతకే భగవంతుడు అన్నది నిజం చేస్తూ తన పార్వేటను విజయవంతంగా పూర్తి చేసుకుని అట్టహాసంగా తిరిగి కొండెక్కారు. తన నివాస క్షేత్రం అహోబిలం చేరుకున్న శ్రీ జ్వాలా నరసింహ స్వామి, ప్రహ్లాదవరద స్వాములకు వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. చివరి గ్రామమైన రుద్రవరం నుంచి అహోబిలం చేరుకుంటున్న పార్వేట పల్లకీకి అహోబిలం పొలిమేర దాక ఎదురేగి వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఉత్సవమూర్తులను దేవాలయ సన్నిధికి తోడ్కొని వచ్చారు. స్వామి రాకతో అహోబిలం క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. తెల్లవారుజామునే గ్రామస్తులందరూ కులమతాలకు అతీతంగా పుణ్య స్నానాలు ఆచరించి పొలిమేర వద్ద మామిడి తోరణాలు కట్టి రహదారికి ఇరువైపుల కొబ్బరి మట్టలు కట్టి సంబరాలు ఆహ్వానం పలికారు. మహిళలు పొలిమేర హద్దు నుంచి దేవాలయం వరకు రహదారి వెంట అవుపేడతో కల్లాపు చల్లి రంగు రంగుల రంగవల్లులు వేసి తమ భక్తిని చాటుకున్నారు. స్వామి పార్వేట ముగియడంతో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 14వ తేదీన ఎగువ అహోబిలంలో, 15వ తేదీన దిగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేయనున్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రాయశ్చిత్త హోమం

ఇన్నిరోజులు గ్రామాల్లో సంచరిస్తూ అలసి పోయిన ఉత్సవ మూర్తులైన శ్రీ జ్వాలనరసింహస్వామి, ప్రహ్లాదవరద స్వాములకు వేద పండితులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ముందుగా నవకళశ స్థాపన (108 కళశాలు)తో పంచామృతాభిషేకం నిర్వహించారు. వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య ప్రాయశ్చిత్త హోమం, లఘు సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను నూతన పట్టు పీతాంబరాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ పూజలు ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్యానారాయన్, జీపీఏ సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఎగువ అహోబిలం చేరుకున్న జ్వాలా నరసింహ స్వామి

పార్వేట ఉత్సవాల్లో భాగంగా దిగువ అహోబిలంలో వెలిసిన ప్రహ్లాదవరద స్వామితో కలసి ఆయా గ్రామాల్లో భక్తులను ఆహ్వానం పలికిన జ్వాలా నరసింహ స్వామి గురువారం ఎగువ అహోబిలం చేరుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా కొలువుంచి అర్చన, అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి కొలువుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

జిల్లా వ్యవసాయ వాతావరణ విభాగం మూత

- అనంతపురం జిల్లా రేకులకుంట కేవీకేకు తరలింపు


కర్నూలు(అగ్రికల్చర్): భారత వాతావరణ విభాగం(ఐఎండీ) ఆధ్వర్యంలో బనవాసిలోని కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా రైతులకు సేవలందిస్తున్న జిల్లా వ్యవసాయ వాతావరణ విభాగాన్ని ఎత్తేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాకు అనంతపురం జిల్లా రేకులకుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలోని వ్యవసాయ వాతావరణ విభాగం సేవలు అందిస్తుంది. బనవాసి కేవీకేలో వ్యవసాయ వాతావరణ విభాగం 2019 లో ఏర్పాటైంది. ప్రతి ఐదు రోజులకు ఒకసారి మండలాల వారీగా వాతావరణ సూచనలు అందిస్తోంది. ఏ మండలాల్లో వర్షాలు కురుస్తాయి.. రాబోయే 5 రోజుల్లో వాతావరణం ఎలా ఉంటుందనే సూచనలు ఈ వ్యవసాయ వా తావరణ విభాగం ద్వారా విడుదలవుతాయి. ఈ సూచనల వల్ల రైతులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకునే వీలుండేది. దీనిని అనంతపురం జిల్లా రేకులకుంట కేవీకేలో కలప డం పట్ల రైతుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

నెరణికిలో 8 గడ్డివాముల దగ్ధం


కాలిపోయిన గడ్డివాములు

హొళగుంద: మండల పరిధిలోని నెరణికి గ్రామంలో గురువారం మధ్యాహ్నం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి ఎనిమిది గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. దాదాపు రూ.4 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామ శివారులో రైతులు వేసుకున్న గడ్డి, జొన్నసొప్ప వాముల పై నుంచి వెళ్లిన విద్యుత్ తీగలకు షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు హొళగుంద పోలీసులతో పాటు ఆదోని, ఆలూరు ఫైర్ స్టేషన్లకు సమాచారం అందించారు. ఎస్‌ఐ పెద్దయ్యనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఫైర్ ఇంజిన్లు వచ్చే సమయానికి పేట గిరెప్ప, మునిస్వామి, చంద్రప్ప, వీరేశ్, శేఖన్న, పెద్ద శేఖన్న, సాదన్న తదితర రైతులకు చెందిన 8 గడ్డి వాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. రెండు ఫైర్ ఇంజిన్లు, ప్రొక్లెయిన్ సహాయంతో ఇతర గడ్డివాములకు మంటలు వ్యాపించకుండా ఫైర్ సిబ్బంది చర్యలు చేపట్టారు. వీఆర్‌ఓ దామోదర గ్రామానికి చేరుకుని ఆస్తి నష్టంపై అంచనా వేసి నివేదికను పై అధికారులకు పంపించారు.

రూ.11కే కేజీ రాగిపిండి


సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నారపురెడ్డి మౌర్య

కర్నూలు(సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఎండీయూ వాహనాల్లో రాగి పిండిని అందుబాటులో ఉంచిందని, కేజీ పిండి ప్యాకెట్‌ను రూ.11లకే ఇవ్వనున్నట్లు జేసీ నారపురెడ్డి మౌర్య తెలిపారు. అలాగే ఉచితంగా కేజీ నుంచి మూడు కేజీల వరకు బియ్యానికి బదులు రాగులు, జొన్నలను కూడా పొందవచ్చన్నారు. గురువారం సాయంత్రం ఆమె కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మార్చి నుంచి పంపిణీ చేసే నిత్యావసర వస్తువుల జాబితాలో జొన్నలు, రాగులను ఉచితంగా పొందవచ్చన్నారు. అలాగే కేజీ రాగి పిండి ప్యాకెట్‌ను రూ.11లకే తీసుకోవచ్చన్నారు. ఈ ప్యాకెట్ విలువ బయటి మార్కెట్‌లో రూ.40 వరకు ఉన్నా పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.11లకే ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కర్నూలు జిల్లాలో 185 టన్నుల ప్యాకెట్లను ఎండీయూ చౌక ధరల దుకాణాలకు పంపామని, వీటిని ఎండీయూ వాహనాల ద్వారా పేద ప్రజలకు బియ్యం, బ్యాగ్లు, చక్కెరతోపాటు పంపిణీ చేస్తారన్నారు.

గ్యాస్ డెలివరీ పూర్తిగా ఉచితం

ఇక నుంచి గ్యాస్ డెలివరీ కోసం ఎలాంటి చార్జీలు వసూలు చేయరాదని జేసీ నారపురెడ్డి మౌర్య గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లకు సూచించారు. గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి 15 కిలోమీటర్ల వరకు గ్యాస్ డెలివరీకి ఎలాంటి చార్జీ తీసుకోరాదన్నారు. జిల్లాలో 15 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ స్థానంలో ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ ఏజెన్సీలను నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా గ్యాస్ డెలివరీకి ఎలాంటి చార్జీలు వసూలు చేయడానికి అవకాశం ఉండదన్నారు. ఒకవేళ గ్యాస్ డెలివరీ బాయ్స్ డబ్బులు తీసుకుంటున్నట్లు ఫిర్యాదు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో పట్టాలు పొందిన 62,444 మందికి సంబంధించి రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని, 51 వేల కన్వేయన్స్ డీడ్‌లు వచ్చాయని, వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సివిల్ సప్లయ్ డీఎం షర్మిల, డీఎస్‌ఓ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలే తరిమి కొడతారు

- ఎన్నికల తరువాత బాబు, పవన్ కల్యాణ్ రాజకీయ సన్యాసం తప్పదు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్



కర్నూలు (టౌన్): కల్లు తాగిన కోతుల్లా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అహంకార పూరిత వ్యాఖ్యలు చేస్తే రాష్ట్ర ప్రజలే చంద్రబాబును, పవన్‌కల్యాణ్‌ను తరిమి కొడతారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. గురువారం స్థానిక సీ.క్యాంపులోని కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో చంద్రబాబు, పవన్‌క ల్యాణ్ సంయుక్తంగా నిర్వహించిన సభకు ప్రజలు రాకపోవడంతో మైండ్ బ్లాక్ అయి పిచ్చిపిచ్చిగా మాట్లాడారన్నారు. సక్కలా మొరిగితే సింహం లాంటి జగన్ బెదిరే పరిస్థితి లేదన్నారు. అన్ని వర్గాల సంక్షేమంతో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుంచి బలీయమైన పార్టీగా ఎదిగిందన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. బలమైన నాయకుడు జగన్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే చంద్రబాబు నాయుడు పవన్ కల్యాణ్‌తో కలిశారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఇప్పుడు ఒకరిపై ఆధారపడి రాజకీయాలు నడపడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల తరువాత చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాజకీయ సన్యాసం తీసుకొని హైదరాబాద్‌కే పరిమితం కాక తప్పదన్నారు.

సూక్ష్మ సేద్యానికి రూ.46.25 కోట్ల ఖర్చు

- ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి వెల్లడి

కర్నూలు(అగ్రికల్చర్): ఈ ఆర్థిక సంవత్సరంలో సూక్ష్మ సేద్యం అమలుకు రూ.45.59 కోట్లు ఖర్చు చేయాలనేది లక్ష్యంగా కాగా.. ఇప్పటి వరకు రూ.46.25 కోట్లు ఖర్చు చేసినట్లు ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ... 2023–24 ఆర్థిక సంవత్సరంలో బిందు, తుంపర్ల వ్యవసాయంలో లక్ష్యాలను అధిగమించినట్లు చెప్పారు. మొత్తం 5,000 హెక్టార్లకు సూక్ష్మ సేద్య సదుపాయం కల్పించాలనేది లక్ష్యమని, ఇప్పటి వరకు 4,500 హెక్టారకు జిల్లా కలెక్టర్ పరిపాలనా అనుమతులు ఇచ్చా రని పేర్కొన్నారు. 4,287 హెక్టార్లకు పరికరాలు, ఇతర మెటీరియల్ సరఫరా చేశామని, 3,900 హెక్టార్లలో మెటీరియల్ ఇన్‌స్టలేషన్ అయిందని తెలిపారు. ఇప్పటి వరకు 3,450 హెక్టార్లలో తనిఖీలు నిర్వహించామన్నారు.